క్లుప్తంగా

క్రీస్తు జననం మానవాళి విముక్తికి మార్గం



వాక్యసందేశాన్నిస్తున్న ఫాదర్ మనోజ్ కుమార్

మధురపూడి: ఏసుక్రీస్తు జననం మానవాళి విముక్తికి మార్గమని ఆర్‌సీఎం చర్చి ఫాదర్ మనోజ్ కుమార్ అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడి ఆర్‌సీఎం చర్చి ఆవరణలో బుధవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఫాదర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులు నిత్యం బైబిల్ పఠనం చేయడంతో పాటు, సమాజానికి సహోదర ప్రేమను పంచాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు, క్రైస్తవులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. రాత్రి 12 గంటల వరకూ జరిగిన వేడుకల్లో రాజమహేంద్రవరానికి చెందిన ఆర్‌సీఎం సిస్టర్లు, రాయి థామస్, కొల్లి జాకోబ్ పాల్గొన్నారు.

పెదపూడి ఎస్‌ఐగా శోభన్‌కుమార్



శోభన్‌కుమార్

పెదపూడి: పెదపూడి ఎస్‌ఐగా శోభన్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకూ కాకినాడ వన్‌టౌన్ ఎస్‌ఐగా పనిచేస్తూ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శోభన్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ రామకృష్ణ కరప స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

యూటీఎఫ్ ధర్నా

మధురపూడి: యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం కోరుకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా జరిగింది. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఒకటే తేదీనే జీతాలు చెల్లించాలని, పీఆర్సీ, డీఏ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా అసోసియేట్ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరి, జిల్లా ఆడిట్ కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జి.శివబాబు, కార్యదర్శి రాజేష్, గోకవరం మండల అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్, త్రిమూర్తులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన పెంచుకోవాలి



పెదరాయవరంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు

రంగంపేట: విత్తనశుద్ధిపై రైతులు అవగాహన పెంచుకుని నాణ్యమైన దిగుబడులు సాధించాలని బాపట్ల ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పి.హనిశ్రీ, ఇ.హిమజ, బి.లీనామాధురి, కె.లహరిలు అన్నారు. మండల పరిధిలోని పెదరాయవరంలో స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద పంట సేద్యంపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వరి పంటకు చీడ, పీడ, కాయ తొలుచు పురుగులు నుంచి కాపాడటానికి, నేల నుంచి వ్యాపించే శిలీంద్రాలు, బ్యాక్టీరియాలు బారిన పడకుండా మొక్కలు ఆరోగ్యంగా ఉండటానికి క్లోరిపైరిఫోస్, ఇమిడాక్లోపిడ్ మందులు పిచికారీ చేయాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకుని శాస్త్రీయ దృక్పథంతో సేద్యం చేస్తే శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందవచ్చన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి

అనపర్తి: సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తన కుమారుడు సబ్బెళ్ల సురేష్‌రెడ్డిని సజీవంగా చూసుకోవాలన్నదే తన లక్ష్యమని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. సురేష్‌రెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని లక్ష్మీనరసాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు సబ్బెళ్ల సురేష్‌రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దాట్ల కిరణ్ రాజు, ఎంపీటీసీ సురకాసుల శివ, చింతా ప్రభాకర్‌రెడ్డి, పులగం శివారెడ్డి, నేదూరి సత్యజగదీష్, నల్లమిల్లి శివసాయినాథ్‌రెడ్డి, కర్రి సందీప్‌రెడ్డి, గుడిమెట్ల శివశంకర్‌రెడ్డి, కర్రి తేజపవన్ మణికంఠరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

- హుషారుగా క్రీడా పోటీలు
- గ్రామాల్లో యువత సందడి



మర్రిపూడిలో క్రీడాకారులతో ప్రజాప్రతినిధులు

రంగంపేట: గ్రామ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని మర్రిపూడిలో బుధవారం ఆమె ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేము మాధవి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిక్కవోలు: మండలంలోని పందలపాక ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను స్థానిక సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. రెండో రోజు ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గొలుగూరి నాగిరెడ్డి, తొస్సిపూడి మాజీ ఉప సర్పంచ్ తేతలి సూర్యచంద్రారెడ్డి, తొస్సిపూడి వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లమిల్లి త్రినాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, శ్రీవల్లిదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గండివాసు, సొసైటీ డైరెక్టర్ పడాల వీర్రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

మధురపూడి: కోరుకొండ మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు రెండోరోజు బుధవారం ఉత్సాహంగా కొనసాగాయి. మండలంలోని 24 సచివాలయాల పరిధిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. గాదరాడలో కబడ్డీ, వాలీబాల్, బూరుగుపూడిలో వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. బూరుగుపూడిలో వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్ తేజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న పోటీలు

రాజానగరం: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు గ్రామ సచివాలయాల స్థాయిలో రెండోరోజైన బుధవారం కూడా కొనసాగాయి. మండలంలోని 31 గ్రామ సచివాలయాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్నాయని ఎంపీడీఓ ఇన్‌చార్జి ఎం. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇక్కడ విజయం సాధించిన వారు మండల స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.



పందలపాకలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు



గాదరాడలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

పేద కుటుంబాల్లో విద్యా వెలుగులు

- విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు
- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



సంపరలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తులసి తదితరులు

అనపర్తి: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం నాంది పలికిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యతా శాతాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ముందంజలో ఉండాలనే ఆకాంక్షతో డిజిటల్ విద్యకు బాటలు వేశారన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడుల్లో చేర్పించేలా అమ్మ ఒడి పథకాన్ని అమలు చేసిన సీఎం జగన్ నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వారా కుమారి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ బండారు శ్రీనివాసరావు, కొండేటి భీమేష్, పార్టీ మండల కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరక్టర్ షణ్ముఖి చిట్టిరాజు, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, కోనాల సత్యనారాయణరెడ్డి, పేపకాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: పేద కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి అన్నారు. జి.మామిడాడ, సంపర, పెదపూడి గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు 149 ట్యాబ్‌లు పంపిణీ బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ పేద విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వెంకటేశ్వరరావు, సీవీవీ సత్యనారాయణ, సర్పంచ్ లంక మున్ని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రంగంపేట హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



బిక్కవోలులో ట్యాబ్‌లను అందిస్తున్న నాయకులు

రంగంపేట: ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకుని చదువులో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి సూచించారు. బుధవారం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కో విద్యార్థికి రూ.32 విలువైన ట్యాబ్ అందిస్తున్నారన్నారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావులు హాజరై విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపర్తి సూర్యకుమారి, విద్యా కమిటీ చైర్ పర్సన్ ఉల్లి వసంత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిక్కవోలు: విద్యార్థులకు బంగారు భవిష్యత్తే లక్ష్యంగా ప్రభుత్వం విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, కొమరిపాలెం ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు ఉన్నత పాఠశాల, మెళ్లూరు ఉన్నత పాఠశాలల వద్ద ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో బిక్కవోలు ఉపసర్పంచ్ డాక్టర్ జంగా మురళీకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బుద్ధాల కన్నారావు, ఎంఈఓలు సీహెచ్ సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, హెచ్‌ఎం ప్రభాకర్ సర్పంచ్ సాయిరాం, ఉప సర్పంచ్ కొమ్మన ఆనంద్, హెచ్‌ఎం జి.లక్ష్మి పాల్గొన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే రావాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- వేండ్రలో గడప గడపకూ మన ప్రభుత్వం



వేండ్రలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: పేదరికమే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న గొప్ప మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వేండ్రలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ గడపకు వెళ్లిన మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే మా కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని ప్రజలు చెబుతున్నారన్నారు. మా కుటుంబాలకు ధైర్యం, మా పిల్లల భవిష్యత్‌కు భరోసా, రాష్ట్రాభివృద్ధికి దిక్సూచి ముఖ్యమంత్రి జగన్ అని ప్రజలు ఆనందంతో కొనియాడుతున్నారన్నారు. ప్రజల్లో రోజురోజుకు జగన్‌కు మంచి ఆదరణ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోసూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎ.త్రిమూర్తులు, పైన సొసైటీ డైరెక్టర్ పేపకాయల సూర్యనారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నర్ల సాంబమూర్తి, రాజుపాలెం ఉప సర్పంచ్ నాగుమళ్ల వీరభద్రరావు, సర్పంచులు దోకుబుర్ర కృష్ణ, సుందరపల్లి ప్రమీల, ఎస్సీ సెల్ కన్వీనర్ మోర్త శ్రీను, పార్టీ గ్రామ కన్వీనర్ ఎస్.గంగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సాంబత్తుల చంటి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే అందరి సంక్షేమం

- రూ.9.40 కోట్లతో కోరుకొండ అభివృద్ధి
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కోరుకొండలో గడప గడపకూ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ఆయన బుధవారం కోరుకొండలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం మసీద్ సెంటర్, బస్టాండ్ సెంటర్, సీతారామ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి బాగోగోలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ కోరుకొండ అభివృద్ధి కోసం రూ.9.40 కోట్లు కేటాయించామన్నారు. రూ.1.25 కోట్లతో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం రోడ్డు విస్తరణ, రూ. 30 లక్షలతో గిరి ప్రదక్షిణ ఫుట్‌పాత్ మార్గం నిర్మాణం, రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టామన్నారు. సొంతిల్లు లేని పేదలకు కాపవరంలో ఇంటి స్థలాల పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీతారామనగర్‌లో జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ సౌజన్యంతో, తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి బహూకరించిన వాటర్ ట్యాంకు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, పార్టీ నాయకులు తాడి హరిశ్చంద్ర ప్రసాద్ రెడ్డి, పసుపులేటి బుల్లియ్య నాయుడు, కేతినీడి అశోక్, బెల్లం ప్రసాద్, పత్తి పాపారావు, కోడూరి సత్తిరెడ్డి, చెరుకూరి దుర్గారావు పాల్గొన్నారు.

రూ.27.43 కోట్ల బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం

పెదపూడిలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



పెదపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కేతా తులసి

పెదపూడి: 2024-25 సంవత్సరానికి గాను రూ.27.43 కోట్ల బడ్జెట్‌కు మండల పరిషత్ సభ్యులు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పెదపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో కృషి చేయాలని కోరారు. మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలన్నారు. ఎంపీడీఓ సాయిబాబు మాట్లాడుతూ బడ్జెట్‌కు సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను అన్ని పద్దుల ఆదాయంగా రూ.27,43,39,700 కాగా అన్ని వ్యయాలు కలిపి రూ.27,43,12,900 అయ్యాయని, మిగులు బడ్జెట్‌గా రూ.76,800 ఉందని చదివి వినిపించారు. దీనికి సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో కాండ్రేగుల, పైన, గండ్రేడు ఎంపీటీసీ సభ్యులు పేపకాయల వెంకటరమణ, సుందరపల్లి సుధాకర్‌బాబు, గుత్తుల శివకుమార్, మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కొంతమందే హాజరైతే మొత్తం అందరికీ సరకులు ఇస్తున్నట్లు రికార్డులు ఎందుకు రాస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై సూపర్‌వైజర్లు శ్రీగౌరి, శ్రీపద్మ సమాధానమిస్తూ తాము అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించినపుడు రికార్డులు, సరకులు పరిశీలిస్తున్నామని, వాటిలో ఏవైనా తప్పులు కనిపిస్తే వెంటనే వారికి మెమో జారీ చేసి తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నామని చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్నబాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సంకల్పమే ఆయుధంగా ముందుకుసాగాలి



స్వామి వివేకానంద ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ముఖ్య అతిథులు

అనపర్తి: సంకల్పమే ఆయుధంగా యువత ముందుకుసాగాలని ఎమ్మెల్యే సతీమణి, వైఎస్సార్ సీపీ నాయకురాలు సత్తి ఆదిలక్ష్మి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక జీబీఆర్ విద్యా సంస్థల సెమినార్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతీయ యువతకు దిశా నిర్దేశనం చేసిన స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలని యువతకు సూచించారు. స్వామి వివేకానంద ప్రతిభ పరీక్షలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన 23 విద్యాసంస్థలకు చెందిన 69 మంది విద్యార్థులకు, 23 మంది ఉపాధ్యాయులకు స్వామీజీ సాహిత్యం, ప్రశంసా ప్రతాలను అందజేశారు. మండల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అనపర్తి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.ప్రియదర్శిని, రామవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.మేఘనరెడ్డి, అనపర్తి టీఏఆర్ స్కూల్ విద్యార్థిని ఆర్.గంగామణిశ్రీలకు స్వామి వివేకానంద ప్రతిభా పురస్కారాల పేరిట ఒక్కొక్కరికి రూ.1000, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాయవరం సాయితేజ విద్యానికేతన్ డైరెక్టర్ కర్రి భానురేఖ, రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం.దుర్గాప్రసాద్, సర్పంచ్ వారా కుమారి, డాక్టర్ ఏఎస్ఎన్ మూర్తి, తేతలి త్రినాథరెడ్డి, కర్రి సందీప్‌రెడ్డి, మహర్షి సాగర్, జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ పీఆర్ఎల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నరేళ్ల అభివృద్ధి క్యాలెండర్ ఆవిష్కరణ



అభివృద్ధి పనుల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: మండలంలోని పందలపాకలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగున్నరేళ్లుగా చేసిన అభివృద్ధి పనులను క్యాలెండర్ రూపంలో ముద్రించారు. పందలపాక సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి సొంత ఖర్చుతో 5 వేల క్యాలెండర్లను ముద్రించగా వాటిని బుధవారం అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయం-1 కన్వీనర్ కర్రి సతీష్, సచివాలయం-2 కన్వీనర్ కర్రి ఇస్రారెడ్డి, కొంకుదురు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యులు యాసలపు శ్రీనివాస్, రొంగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ రైతులకు సదస్సు



మాట్లాడుతున్న డీజీఎం ప్రకాష్

సీతానగరం: రఘుదేవపురంలో పామాయిల్ రైతులకు బుధవారం పెద్దాపురం పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏఎస్ ప్రకాష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడి సాధించేందుకు మెళకువలు తెలియజేశారు. డ్రిప్ ద్వారా ఎరువులు పెట్టడంతో చెట్టుకు అన్ని వైపుల నుంచి ఎరువు అందుతుందున్నారు. సస్యరక్షణ, నీటి యాజమాన్య పద్ధతులను వివరించారు.

ఫర్నీచర్ వితరణ



సీతానగరం డిగ్రీ కళాశాలకు అందించిన ఫర్నీచర్

సీతానగరం: స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు కుమారుడు డీవీ శివ కార్తిక్ రూ.1.20 లక్షల విలువైన ఐదు జతల బెంచీలు, డెస్కులు, ఎనిమిది స్టూడెంట్ బెంచీలు, నాలుగు టీచర్ల టేబుళ్లను కళాశాలకు అందించారు. దీనిపై ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు కళాశాలకు వచ్చిన రెండేళ్లలో వాళ్ల అమ్మగారి జ్ఞాపకార్థం సుమారు రూ.4 లక్షల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు కళాశాలలో చేపట్టారు.

సమ్మె ఉద్దేశం విరమణ



సమ్మె ఉద్దేశం విరమించుకుంటున్నామని వినతిపత్రం ఇస్తున్న వలంటీర్లు

సీతానగరం: సమ్మె చేసే ఉద్దేశం విరమించుకుంటున్నామని మండలంలోని గ్రామ వలంటీర్లు బుధవారం ఆయా పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందించారు. తమ డిమాండ్లు అమలు చేయాలని, లేకుంటే ఈనెల 29న సమ్మెకు సిద్ధమవుతామంటూ సీతానగరం, చినకొండేపూడి పంచాయతీ కార్యదర్శులు ఎస్‌వీవీ సత్యనారాయణ మూర్తి, ఎం.సత్యవాణిలకు గ్రామ వాలంటీర్లు మంగళవారం నోటీసులు అందించారు. అయితే బుధవారం వాటిని వెనక్కి తీసుకుంటున్నారు. మంగళవారం ఆడదాం ఆంధ్రా కార్యక్రమంలో విధులు నిర్వహించామని తెలిపారు.

డాక్టరేట్ పొందిన రాజీవ్‌కు సత్కారం



రాజీవ్‌ను సత్కరిస్తున్న సబ్బెళ్ల కృష్ణారెడ్డి తదితరులు

అనపర్తి: సీటీజీ యూనివర్సల్ కళాశాల నుంచి డాక్టరేట్ పొందిన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ సీహెచ్ రాజీవ్‌ను ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి సత్కరించి అభినందించారు. బుధవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంత చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి బి.రవికుమార్, పాలకవర్గ సభ్యులు జి.ఈశ్వరరావు, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, షేక్ పీర్ సాహెబ్, కోనాల సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ వారా కుమారి పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో విద్యార్థుల సత్తా

ప్రకాశం నగర్: కిక్ బాక్సింగ్ అండర్ - 19 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. గంగవరపు అక్షిత ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, కుడిపూడి సింధు ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్‌వీఎల్ నరసింహం బుధవారం ప్రకటనలో తెలిపారు. విజేతలను జోన్ వన్ అండ్ టూ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఐ.శారద, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి జేవీవీస్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు అభినందించారన్నారు.